www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 175 | ఆదివారం, మార్చి 17 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## దేశంలో మోగిన

# ఎన్నికల నగారా

- 7 దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు
నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఏపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న
లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు




**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏదుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్ర దేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ

మిగతా 3లో...



## పదేళ్లుగా తెలంగాణను

# దోచుకున్న కేసీఆర్

- ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది
- మరోమారు గెలుపు బిజెపిదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ

**నాగర్‌కర్నూల్,(క్విక్ టుడే) :** కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు.

మిగతా 3లో...

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు

# కస్టడీ

- రౌస్ అవెన్యూ కోర్టు ముందుకు కవిత
- ఇడి కార్యాలయంలోనే వైద్య పరీక్షలు
- లిక్కర్ కేసు ఓ కట్టుకథ అన్న కవిత
- న్యాయపరంగా పోరాడుతామని వెల్లడి
- వారం రోజులు ఇడి కస్టడీకి అనుమతి
- పదిరోజుల కస్టడీ కోరిన ఇడి అధికారులు



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి ఎదుట ఈడీ అధికా రులు హాజరుపరిచారు. శుక్రవారం సాయం త్రం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న అధికారులు.. రాత్రి సమయంలో ఢిల్లీ తరలి ంచారు. రాత్రంతా ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కవితను.. శనివారం ఉదయం 11 గంట ల సమయంలో.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో.. జస్టిస్ ఎంకే నాగ్ పాల్ బెంచ్ ఎదు ట హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు లో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది.

మిగతా 3లో...

## రానున్న పార్లమెంట్

# ఎన్నికలు రెఫరెండమే

- వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
- ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేసాం
- ప్రజలిచ్చిన తీర్పుతో ముందకు సాగుతున్నాం
- కవిత అరెస్ట్ అంతా మోడీ, కేసీఆర్ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
- వందరోజుల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదం తో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగా ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభు త్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుం టున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల

మిగతా 3లో...




## తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్

# ఎన్నికలు

### మే 13న పార్లమెంట్‌తో పాటు కంటోన్‌మెంట్ ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలం గాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు

మిగతా 3లో...

## తెలంగాణ రాజకీయాల్లో

# మరో సంచలనం



- బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్
- కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
- వెనువెంటనే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ

వివరాలు 3లో

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం

### బ్లాక్ మెయిల్ రాజకీయాలు - అరెస్ట్‌ను ఖండించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ - ప్రవీణ్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు

**హైదరాబాద్,(క్విక్ టుడే) :** బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డను కావాలనే

# బీజేపీ ప్రభుత్వం వేధింపులు

**ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు**

**క్లాక్ టవర్ సెంటర్లో ధర్నా, రాస్తారోకో**

**నిరసనగా మోదీ దిష్టిబొమ్మ దహనం**

**నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16. (క్విక్ టుడే) :** ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో తెలంగాణ ఆడబిడ్డను కావాలనే బిజెపి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని కంచర్ల భూపాల్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా కూడా విచారణకు సహకరించిన ఎమ్మెల్సీ కవితను... అరెస్టు చేయమని చెప్పి ఎలా అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. ఈడీ అధికారులకు దమ్ముంటే మొదటగా మోదీని అరెస్టు చేయాలని, కార్పొరేట్ సంస్థల అధిపతి అయిన అదానికి శ్రీలంకలో దాదాపు ఐదారు వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించినందుకు మోడీని అరెస్టు చేయాలని ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ అధ్యక్షుడే చెప్పాడని ఆయన అన్నారు. జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై కవితను అరెస్టు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలకు





బరితెగించిన కూడా ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి , కనగల్ ఎంపీపీ కరీం పాషా , రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కౌన్సిలర్లు యామ దయాకర్, గణేష్, %రాజు% చైర్మెన్ వంగాల సహదేవరెడ్డి నాగరత్నం రాజు, కో ఆప్షన్ సభ్యులు జలాలుద్దీన్ రంజిత్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నలగొండ తిప్పర్తి కనగల్ మండల అధ్యక్షులు దీప వెంకటరెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య, వనపర్తి నాగేశ్వరరావు, లొడంగి గోవర్ధన్, బకరం వెంకన్న, సందినేని జనార్దన్ రావు,మెరుగు గోపి, అవినాష్, మహిళా నాయకులు కొండ స్వరూప, నర్రి రేణుక, వనపర్తి జ్యోతి తదితర మండల గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

ఉపసంహరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది.లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో తెలంగాణ నుంచి ఒక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమిషన్ వివరించింది.

## దేశంలో మోగిన ఎన్నికల నగారా

స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు కస్టడీ

ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరిం చారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిళ్ళై ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని.... రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. ఆప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీపేర్కొంది.

# తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

**బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**

**కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి**

**వెనువెంటనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ**

**హైదరాబాద్,మార్చి16:** తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస–బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు.

## పదేళ్లుగా తెలంగాణను

రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు.

## ఎస్సెస్సీ విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16. (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జేబీఎస్ ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ చైతన్య జూనియర్ కళాశాల అన్సారి కాలనీ నల్గొండ వారి సౌజన్యం తో విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానానికి చేకూరాలని, అందరూ 10/10 జిపిఎ సాధించాలని కోరా రు , పేదరికం పోవాలంటే ప్రతి ఒక్కరూ మంచి చదువుతోనే జీవి తాలు మారుతాయి అని అన్నారు. జేబీఎస్ స్కూల్ ప్రధానోపాధ్యా యులు నిర్మల్ రెడ్డి, లెక్చరర్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ బొజ్జ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలు పెట్టుకొని లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగిరెడ్డి. శ్రీనివాస్. నరసింహారెడ్డి.సంపత్ కుమార్. కర్ణాకర్ రెడ్డి. అధ్యాపకు రాళ్లు రూప. రేణుక.ప్రతిమ. రత్నమాల. విద్యార్థి సంఘ నాయకులు జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్.కిన్నెర సిద్దు చందు పాల్గొన్నారు.



## ఛాయ సోమేశ్వరాలయంలో సోమనాథునికి

# ఘనంగా అభిషేకం



నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16. (క్విక్ టుడే) : పదవ తరగతి పరీక్షలు ట్రస్మా అధ్వర్యంలో పానగల్లు పచ్చల సోమేశ్వర ఆలయంలో స్వామి వారిని అభిషేకించిన అనంతరం గర్భగుడి లో విద్యార్థుల హాల్ టిక్కెట్ లను ఉంచి నిర్వహించిన పూజా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి (డీ ఇ ఓ) భిక్షపతి తో కలిసి టీ ఆర్ ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ పదవ తరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాకార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, చాయ సోమేశ్వరాలయ ఛైర్మన్ గంట్ల అనంత రెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీ వీ రావు, ట్రస్మ జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, ట్రస్మా నల్లగొండ పట్టణ ప్రెసిడెంట్ ఎండీ అజీజ్ షరీఫ్, ఎంసిసి 9 నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పాముల అశోక్ ముదిరాజ్, అరోరా విద్యా సంస్థల చైర్మన్ గౌర్రె వెంకట్ రెడ్డి, మహేశ్ శ్రీనివాస్ లు ఎల్లారెడ్డిగూడెం కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.



## కుల గణనకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయం

**మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16.(క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్రం లో కుల గణన నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం హర్షణియమని జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందుకోసం రూ. 150 కోట్ల నిధులకు ఆమోదం తెలిపినదని ఆయన అన్నారు. ఈ కుల గణనతో ప్రతి ఇంట్టికి కుల, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాలను సేకరించడం జర్గుతుందని ఆయన అన్నారు .

(మొదటి పేజీ తరువాయి)

# రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండవే

అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా–భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృ తంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచు కుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్దికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఈవో భిక్షపతి

**పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలపై పరిశీలన - హాల్ టికెట్ నెంబర్ ల పరిశీలన**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16 (క్విక్ టుడే) :** ఈనెల 18 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి సందర్శించారు. శనివారం జిల్లా కేంద్రం లోని దేవరకొండ రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బి టి ఎస్ డేట్ పాఠశాలను సందర్శించారు. మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో నెంబర్లు వేయడానికి పరిశీలించారు. దేవరకొండ రోడ్డు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏం. సోమయ్య, డిపార్ట్మెంట్ అధికారి మమత, లాజర్ చిన్న మాధవరెడ్డి, డైట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రు నాయక్ ఉపాధ్యాయులు ప్రతాప్ రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# రాజీకి అర్హమైన కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవాలి

- విలువైన సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలి
- నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16. (క్విక్ టుడే) :**
నల్లగొండ జిల్లాలోని ఆయా కోర్టులపరిదులలో శనివారం మొదటి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ ను నల్లగొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గల అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తునట్లు, రాజీకి అర్హమైన కేసులను కక్షిదారులు పరిష్కరించుకొని, తమయొక్క విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి మొదటి అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి ,జి.సంపూర్ణ ఆనంద్, రెండొవ అదనపు జిల్లా జడ్జి, డి .దుర్గ ప్రసాద్,మూడవ అదనపు జిల్లా జడ్జి, కే.కవిత ,నాల్గోవ అదనపు జిల్లా జడ్జి, మేజిస్ట్రేట్స్, న్యాయవాద సంఘం అధ్యక్షులు నేతి రఘుపతి ,రవి కుమార్ ,కార్యదర్శి , న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం, వివిధ శాఖల బ్యాంకు , బి.యస్.ఎన్.ఎల్. సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 123 సివిల్ కేసులు,4991 క్రిమినల్ కేసులు, 1,24,165 ప్రిలిటిగేషన్ కేసులను, మొత్తం 129279 కేసులు పరిష్కారమయినాయి. రూ.6,09,31,576 బాధితులకు నష్టపరిహారంగా అందచేశారు.

# సీఎంఆర్ వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తాం

- రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16.(క్విక్ టుడే) :** 2023-24 వానాకాలానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. నివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్ హైద్రాబాద్



నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. 2023-24 వానాకాలం సి ఎం ఆర్ మిగిలిపోయిన 2 లక్షల759 మె. టన్నుల ను వేగవంతం చేసి ఎఫ్ సి ఐ పంపించాలని కమిసినర్ ఆదేశించారు.ఇందుకుగాను ప్రతిరోజు 3000 మె. టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. 2022-23 యాసంగి సి ఎం ఆర్ మిల్లర్ల నుండి సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2023-24 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తో పాటు,పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డి ఎం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే వల్నరబిలిటీ మ్యాపును రూపొందించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 16.(క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టర్ కు సంబంధించిన వల్నరబిలిటీ మ్యాపింగ్ ను రూపొందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెక్టోటల అధికారులు వారి సెక్టార్ కు కేటాయించిన పోలీసు అధికారులతో కలిసి సంయుక్తంగా వారి సెక్టార్ ను సందర్శించి మంగళవారం లోపు వల్నరబిలిటీ మ్యాపింగ్ పంపించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా , స్వేచ్ఛ వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇందుకు వారు సమర్పించే వల్నరబులిటీ మ్యాపింగ్ అత్యంత ముఖ్యమని అన్నారు. అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

**మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



**మేడ్చల్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## కుట్రపూరితంగానే

# కవిత అరెస్టు

- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి
- మేడిపల్లిలో మోడీ దిష్టి బొమ్మను దహనం








**మేడిపల్లి, క్విక్ టుడే :** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు చేసిన అరె స్ట్ ఖండిస్తూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో ప్రధాని మోడీకి వ్యతిరేఖంగా నిరసనలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కవిత అనైతిక అరెస్ట్ ని ఖండిస్తు, కేంద్రంలోని మోడీ, రాష్ట్రం లోని కేడి కలిసి కట్టుగా బీఆర్ఎస్ పై కుట్ర పన్నారని ఆరోపించిన మేయర్ పేర్కొన్నారు. మోడీ వచ్చే ముందు ఈడి వస్తుందని ఎద్దేవా చేసారు... గత ఎన్నికల ముందు బీజేపీ కాంగ్రెస్ లు బీఆర్ఎస్ పై కుట్రలు పన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల మళ్ళీ బీజేపీ కాంగ్రెస్, బీఆర్ ఎస్ పై కుట్రలో భాగంగానే కవితని అరెస్ట్ చేశారని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు,బీ.ఆర్.ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**మేడ్చల్ :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసినందున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో పార్లమెంటు ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుండే పార్లమెంటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున తక్షణమే పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు , వివిధ రకాల ప్రచార సామాగ్రిలు తొలగించాలని, 24, 48 ,72 గంటలలో తొలగించాల్సిన వాటిని సకాలంలో తొలగించాలని, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీని తక్షణమే పని ప్రారంభించేలా చూడాలని,నివేదికలను ఎప్పటికప్పుడు పంపించాలని, ఎన్నికలకు సంబంధించి తప్పనిసరిగా రూపొందించే సామాగ్రి, ఇతర సామాగ్రి పై దృష్టి సారించాలని, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ,ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉపయోగించుకునే విధంగా ముందు నుండి చర్యలు చేపట్టాలని, ఏ ఒకరి నుండి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, ఈవీఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే స్పందించాలని, కంట్రోల్ రూమ్ ల ఏర్పాటుతోపాటు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు తక్షణం పని ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ తో పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియా తో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని, సువిధ ద్వారా ఇచ్చే అన్ని అనుమతులకు తగు ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 129 సెక్షన్ పై అందరికీ అవగాహన కల్పించాలని, శాంతి భద్రతలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, బందోబస్తు ప్రణాళిక, ఎన్నికల వెబ్ పోర్టల్ అప్డేట్ చేయడం, నగదు, మద్యం సీజ్ చేయడం ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి తు.చ తప్పకుండా అమలు చేయడం, ఎన్నికలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. అడిషనల్ సీఈవో లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ లు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, మల్కాజిగిరి డి సి పి నిఖిత పంత్, జి హెచ్ ఎం సి జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, ఏఆర్ ఓ లు,ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో బ్రేక్ దర్శనాలకు బ్రేక్ - సిఫార్సు లేఖలను స్వీకరించబోమన్న టిటిడి

**తిరుమల,మార్చి16:** కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం కోసం వచ్చే సామాన్యల కోసం మరింత సమయం దక్కనుంది. స్వామివారిని దర్శించుకోవడానికి మాత్రం వివిధ మార్గాలున్నాయి. సర్వదర్శనం, ఉచిత దర్శనం, స్పెషల్ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనం ఇలా పలు మార్గాల్లో వెంకన్నను దర్శనం చేసుకుంటారు. అయితే తాజాగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేక్ వేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు గాను నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో నేటి నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రజాప్రతినిధులుకు ఇప్పటికే టీటీడీ సమాచారం అందించింది. టీటీడీ తీసుకున్న తాజా నిర్ణయంతో వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేక్ పడనుంది. సిఫార్సు లేఖలు అనుమతించనప్పటికీ.. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా వస్తే మాత్రం బ్రేక్ దర్శనం కల్పిస్తారు.

# సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత

లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుది సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.



కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజలందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్టించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో



రాణి మహల్

మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

### 14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని



స్కంద పుష్కరిణి

నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా



రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.



ఏకశిల ధ్వజస్తంభం

## బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

*ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.*



అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

## ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.




## ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడుచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.




ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేనని, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

## 137 టన్నుల బండ రాయి..

### పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్టే ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.





## మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్


జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా అప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి.

జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చేస్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.



# 'చెత్త' అపార్ట్‌మెంట్ రికార్డు..

## భూ ఉపరితలంపై అడుగుపెట్టిన మొదటి మనిషి నేనే!!



ఆ అపార్ట్‌మెంట్ నిండా చెత్తే.. ఎక్కడ చూసిన దుమ్ము, ధూళే.. పైగా ఆ చెత్తను నాలుగు దశాబ్దాలుగా పరిరక్షిస్తున్నారు. పుట్టగొడుగులు, పురుగులు రాకుండా ప్రతిరోజూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదంతా వింటుంటే.. వెంటనే ఆ అపార్ట్‌మెంట్ 'చెత్త' కథ ఏంటో తెలుసుకోవాలని ఉంది కదూ! అసలు విషయం ఏంటంటే.. న్యూయార్క్‌కు చెందిన వాల్టర్ డి మారియా అనే వ్యక్తి 1977లో దుమ్ము, ధూళి ఉపయోగించి, ఓ అందమైన ఆర్ట్ తయారు చేయాలని నిర్ణయించుకున్నాడు.వెంటనే 250 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ఓ అపార్ట్‌మెంట్ నిండా 140 టన్నుల దుమ్ము, ధూళి నింపాడు. తర్వాత వివిధ మార్పులు, చేర్పులు చేస్తూ.. చెత్తతో నింపిన అందమైన కళాకృతిని తయారు చేశాడు. దీనికి 'న్యూయార్క్ ఎర్త్ రూమ్'గా పేరు పెట్టి, సందర్శకులను ఆహ్వానించాడు. మొదట్లో అందరూ అతన్ని పిచ్చివాడిగా భావించినా.. ఆ గదిని చూసి ఆశ్చర్యపోయారు. మానవ మనుగడ మొదలు కాకమునుపు ఉన్నటువంటి భూ ఉపరితలంగా ఆ గది కనిపిస్తుంది.చెట్టు చేమ.. పుట్ట పురుగు ఉండవు. ఒకరకంగా చెప్పాలంటే అక్కడ అడుగుపెడితే.. భూ ఉపరితలంపై అడుగుపెట్టిన మొదటి మనిషి మనమే అన్న అనుభూతి కలిగిస్తుంది. అయితే, ఆ అదృష్టం మనకు లేదు. సందర్శకులు కేవలం ఆ గదిని చూడవచ్చు, ఆ మట్టి వాసనను ఆస్వాదించవచ్చు. ప్రస్తుతం పెరిగిపోతున్న సందర్శకుల ర ద్దీని నియంత్రించడానికి రోజులో ముందుగా బుక్‌చేసుకున్న వందమందికి మాత్రమే అనుమతి ఇస్తున్నారు.





# నగరంలో నయా ట్రెండ్

**డిజైన్‌లను బట్టి బ్లౌజ్‌కు రూ.600 నుంచి 5వేల వరకు చార్జీ! రోజుకు రూ. 1000 వరకు వస్తున్నాయి!**

**కంప్యూటరైజ్డ్ బొటిక్‌ల హవా**

**గంటల వ్యవధిలోనే ఎంబ్రాయిడరీ డిజైన్ పూర్తి**

**ఆసక్తి చూపుతున్న మహిళలు**



**విద్యానగర్/కరీంనగర్:** బొటిక్ రంగం పెరిగిన ఆధునికతతో మగ్గం వర్క్ నుంచి కంప్యూటరైజ్డ్ రంగంలోకి అడుగిడింది. మనకు నచ్చిన డిజైన్లలో బ్లౌజులు, డ్రెస్‌లను కుట్టించుకునే అవకాశం కంప్యూటరైజ్డ్ బొటిక్ ద్వారా మహిళలకు లభించింది. ఫ్యాషన్ డిజైనర్లు మహిళల కలలకు రూపమిస్తూ బొటిక్ ప్రపంచాన్ని కలర్‌ఫుల్‌గా మారుస్తున్నారు. అతివల మనసు దోచే బొటిక్‌లెన్నో రోజురోజుకూ కరీంనగర్‌లో వెలుస్తూ ఫ్యాషన్‌మయంగా మార్చేస్తున్నాయి. వైవిధ్యాన్ని కోరుకునేవారికి సృజనాత్మకతను జత చేస్తూ కంప్యూటర్ ద్వారా కొత్త ఫ్యాషన్లు రూపొందిస్తున్నారు.

డిజైన్ బట్టి ధరలు:
కరీంనగర్‌లో ప్రస్తుతం కంప్యూటర్ బొటిక్ ఎంబ్రాయిడరీ బ్లౌజులు ధరించడానికి మహిళలు ఆసక్తి చూపిస్తున్నారు. వారు ఎంచుకున్న డిజైన్‌లను బట్టి బ్లౌజ్‌పై డిజైన్ వేయడానికి రూ.600 నుంచి 5వేల వరకు చార్జీ తీసుకుంటున్నారు.

రోజూ మూడు బ్లౌజ్‌లు..:
బొటిక్ కంప్యూటర్ మిషన్స్ రాక ముందు మగ్గం వర్క్ చేసేవారు. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన బొటిక్ కళాకారులు ఒక్క బ్లౌజ్‌పై మగ్గం వర్క్ చేస్తే వారం
కామాఖ్య ఆలయం.. విహార విశేషాలు!
%ాష్ 30, 2021, 12:00 ×ూ
ఖుఋనెష్ట్రుఖు ఎవఎజూశ్రీవ ఎశీబతీ +బఱసవశ్రీఱఅవం –
ాఖునెంష్ట్రఱ
%శుభ కామన దీపం
అస్సాం రాష్ట్రం, గువాహటి. నీలాచల పర్వత శ్రేణులతో అందమైన ప్రదేశం. ఇక్కడే ఉంది కామాఖ్య ఆలయం. ఇది శక్తిపీఠాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని పురాణకాలంలో నరకాసురుడు నిర్మించాడని చెబుతారు. పదహారవ శతాబ్దం నాటి పాలకులు ధ్వంసం చేయడంతో పదిహేడవ శతాబ్దంలో స్థానిక కూచ్‌బేహార్ పాలకుడు మహారాజా బిశ్వసింగ్ పునర్నిర్మించాడు. కామరూప రాజ్యానికి ప్రతీక దేవత కాబట్టి కామాఖ్య అనే పేరు వచ్చినట్లు మరో కథనం. ప్రధాన ఆలయానికి సమీపంలో సౌభాగ్య కుండం ఉంది. దీనిని దేవతల రాజు దేవేంద్రుడు తవ్వించాడని నమ్మకం. మరో ప్రధాన కుండం పేరు భైరవ్ కుండం. ఇందులో మనం ఊహించనంత పెద్ద సైజు తాబేళ్లుంటాయి.

కటి బిహు పంటల వేడుక కూడా ఈ సమయంలో జరుగుతుంది. దీపాలు వెలిగించడమే ప్రధానం. తులసి చెట్టు దగ్గర మొదలు పెట్టి ఇంటి ఆవరణ అంతా దీపాలతో వెలుగులు నింపుతారు. ఇంటింటా వెలిగే దీపాలతోపాటు ఊరంతా సామూహికంగా వెలిగించే దీపాన్ని ఆకాశబంటి అంటారు. దీపం వెలిగిస్తూ ఏ కోరిక కోరితే అది తప్పక నెరవేరుతుందని నమ్ముతారు.

బ్రహ్మపుత్రలో విహారం
మూడు రోజుల కామాఖ్య టూర్ ప్యాకేజ్‌లో గువాహటి విమానాశ్రయంలో టూర్ ఆపరేటర్‌లు పికప్ చేసుకుంటారు. హోటల్‌లో చెక్ ఇన్ అయిన తరవాత సాయంత్రం బ్రహ్మపుత్ర నదిలో సన్‌సెట్ క్రూయిజ్ విహారం ఉంటుంది. మరుసటి రోజు ఉదయం కామాఖ్య దేవి దర్శనం, ఆ తర్వాత బాగలా ఆలయం, భువనేశ్వరి, ఉమానంద, నబగ్రహ, ఉగ్రతార, సుక్లేశ్వర్, బాలాజీ ఆలయాలు, భీమశంకర్ జ్యోతిర్లింగ క్షేత్రం, వశిష్ట ఆలయం, హస్తకళల ఎంపోరియమ్ సందర్శనం ఉంటాయి. మూడవ రోజు గువాహటి ఎయిర్‌పోర్టులో డ్రాప్ చేయడంతో టూర్ ప్యాకేజ్ పూర్తవుతుంది. ఈ సీజన్‌లో క్రూయిజ్ ప్యాకేజ్‌లో కటి బిహు వేడుకలను కూడా చూసే అవకాశం ఉంటుంది.

కన్నడ తీరాన రాయల విడిది
మడకశిరలో సత్యభామ సంతాన వేణుగోపాల స్వామితోపాటు దర్శనమిస్తుంది. అదే విగ్రహంలో రుక్మిణి కూడా ఉంటుంది. దీపావళి సందర్భంగా ఇక్కడ ఉత్తరాది రాష్ట్రాలతో సమానమైన వేడుకలు జరుగుతాయి. ఈ ఆలయాన్ని విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు కట్టించాడు. కర్నాటక %--%







# కామాఖ్య ఆలయం.. విహార విశేషాలు!


### శుభ కామన దీపం

అస్సాం రాష్ట్రం, గువాహటి. నీలాచల పర్వత శ్రేణులతో అందమైన ప్రదేశం. ఇక్కడే ఉంది కామాఖ్య ఆలయం. ఇది శక్తిపీఠాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని పురాణకాలంలో నరకాసురుడు నిర్మించాడని చెబుతారు. పదహారవ శతాబ్దం నాటి పాలకులు ధ్వంసం చేయడంతో పదిహేడవ శతాబ్దంలో స్థానిక కూచ్‌బేహార్ పాలకుడు మహారాజా బిశ్వసింగ్ పునర్నిర్మించాడు. కామరూప రాజ్యానికి ప్రతీక దేవత కాబట్టి కామాఖ్య అనే పేరు వచ్చినట్లు మరో కథనం. ప్రధాన ఆలయానికి సమీపంలో సౌభాగ్య కుండం ఉంది. దీనిని దేవతల రాజు దేవేంద్రుడు తవ్వించాడని నమ్మకం. మరో ప్రధాన కుండం పేరు భైరవ్ కుండం. ఇందులో మనం ఊహించనంత పెద్ద సైజు తాబేళ్లుంటాయి.
కటి బిహు పంటల వేడుక కూడా ఈ సమయంలో జరుగుతుంది. దీపాలు వెలిగించడమే ప్రధానం. తులసి చెట్టు దగ్గర మొదలు పెట్టి ఇంటి ఆవరణ అంతా దీపాలతో వెలుగులు నింపుతారు. ఇంటింటా వెలిగే దీపాలతోపాటు ఊరంతా సామూహికంగా వెలిగించే దీపాన్ని ఆకాశబంటి అంటారు. దీపం వెలిగిస్తూ ఏ కోరిక కోరితే అది తప్పక నెరవేరుతుందని నమ్ముతారు.

### బ్రహ్మపుత్రలో విహారం

మూడు రోజుల కామాఖ్య టూర్ ప్యాకేజ్‌లో గువాహటి విమానాశ్రయంలో టూర్ ఆపరేటర్‌లు పికప్ చేసుకుంటారు. హోటల్‌లో చెక్ ఇన్ అయిన తరవాత సాయంత్రం బ్రహ్మపుత్ర నదిలో సన్‌సెట్ క్రూయిజ్ విహారం ఉంటుంది. మరుసటి రోజు ఉదయం కామాఖ్య దేవి దర్శనం, ఆ తర్వాత బాగలా ఆలయం, భువనేశ్వరి, ఉమానంద, నబగ్రహ, ఉగ్రతార, సుక్లేశ్వర్, బాలాజీ ఆలయాలు, భీమశంకర్

జ్యోతిర్లింగ క్షేత్రం, వశిష్ట ఆలయం, హస్తకళల ఎంపోరియమ్ సందర్శనం ఉంటాయి. మూడవ రోజు గువాహటి ఎయిర్‌పోర్టులో డ్రాప్ చేయడంతో టూర్ ప్యాకేజ్



పూర్తవుతుంది. ఈ సీజన్‌లో క్రూయిజ్ ప్యాకేజ్‌లో కటి బిహు వేడుకలను కూడా చూసే అవకాశం ఉంటుంది.

### కన్నడ తీరాన రాయల విడిది

మడకశిరలో సత్యభామ సంతాన వేణుగోపాల స్వామితోపాటు దర్శనమిస్తుంది. అదే విగ్రహంలో రుక్మిణి కూడా ఉంటుంది. దీపావళి సందర్భంగా ఇక్కడ ఉత్తరాది రాష్ట్రాలతో సమానమైన వేడుకలు జరుగుతాయి. ఈ ఆలయాన్ని విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు కట్టించాడు. కర్నాటక ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం ఇది. ఇక్కడి ప్రకృతి రమణీయతకు ముగ్ధుడైన రాయలు ఇక్కడ ఆలయాన్ని కట్టించి, తన విహారకేంద్రంగానూ, విడిది కేంద్రంగానూ మలుచుకున్నాడు. ఆలయ ప్రాంగణంలో ఇప్పుడు వృద్ధాశ్రమం నిర్మించి అభాగ్యులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించడమైంది. ఇక్కడ మరో విశిష్టత ఏమిటంటే... తులసీమాత ఆలయం. దేశంలో మరెక్కడా తులసీమాతకు ఆలయం లేదని ఇది మాత్రమే ఏకైక ఆలయం అని ఇస్కాన్ ధృవీకరించింది. దీపావళి పండుగతోపాటు దీపావళి తర్వాత పన్నెండు రోజులకు వచ్చే చిలకద్వాదశి కూడా వేడుకగా నిర్వహిస్తారు.

### ట్రావెల్ టిప్స్

మీరు వెళ్తున్న ప్రదేశంలో కరోనా కేసుల తీవ్రతలేదని నిర్ధారించుకున్న తరవాత మాత్రమే ప్రయాణానికి సిద్ధం కావాలి. అలాగే మీరు నివసిస్తున్న ప్రదేశంలో కూడా కరోనా తీవ్రత లేకపోతేనే ఇతర ప్రదేశాలకు వెళ్లాలి.
మీ బస శానిటైజ్ అయినదీ లేనిదీ నిర్ధారించుకోవాలి. అవసరమైతే మరోసారి శానిటైజ్ చేయవలసిందిగా కోరాలి.
మీరు కోవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు ఇంకా వేసుకోనట్లయితే పర్యటన ఆలోచనను వాయిదా వేసుకోవడం మంచిది.
పర్యాటక ప్రదేశంలో పరిసరాల పరిశుభ్రత, ఆహార శు భ్రతతోపాటు భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి.
మీ ఇంట్లో కోవిడ్ హైరిస్క్ పీపుల్ ఉంటే మీ పర్యటన ఆలోచన మానుకోవడమే మంచిది.



# మిద్దె మీద వరి చేను. వారెవ్వా!

మిద్దె పైకి వెళ్దాం పద... కొత్త మాట. ఒకప్పుడు సేద్యం అంటే పొలం అనే భావన. ఇప్పుడు అది మారింది. టెర్రస్ కూడా పంట చేనే అనే ధోరణి పెరిగింది. అయితే ఇన్నాళ్లు కూరగాయలు ఆకుకూరలు మాత్రమే టెర్రస్ మీద పండించడం చూశాం. కాని కేరళలోని స్త్రీలు కొందరు మిద్దె మీద ఏకంగా వరే పండించేస్తున్నారు. కుండీల్లో వరి పండి కంకులుగా కోతకు సిద్ధం కావడం విశేషమే.ఆడవాళ్లు ఇప్పుడు ఆధునిక సేద్యవనితలు.
మిద్దె మీద వరి చేను ప్రత్యక్షం కావడం కొంత వింతగానే ఉండొచ్చు. పూల కుండీలు, వంకాయలు, బెండకాయలు మిద్దె తోటల్లో కనిపించడం సాధారణం. కొందరు ఆకుకూరలు, సొరకాయలు, పొట్ల కాయలు కూడా పండిస్తున్నారు. కాని వరిని కూడా మిద్దె మీద పండించవచ్చని కేరళ మహిళలు పదేళ్లుగా నిరూపిస్తున్నారు. గత రెండేళ్లుగా కోవిడ్ మూలంగా ఇళ్లకే పరిమితం కావాల్సి రావడం వల్ల ఈ మిద్దె వరి సేద్యం ఇంకా పెరిగింది.
కుండీల్లో వరి: తిరువంతపురం సమీపంలోని శ్రీకారయంకు చెందిన అంబిక అనే గృహిణి ఐదేళ్ల క్రితం తన టెర్రస్ మీద ప్లాస్టిక్ కుండీల్లో వరి పండించి అందరి దృష్టినీ ఆకర్షించింది. తన మిద్దె మీద మొత్తం 100 ప్లాస్టిక్ కుండీలు పెట్టి వాటిలో సేంద్రియ ఎరువు నింపి, ఒక్కోకుండీలో మూడు నాలుగు వరి మొలకలు నాటి 'ఉమ' అనే వరి వంగడాన్ని 110 రోజుల్లో పండించింది. ఆమె తన పైరు ఎదగడానికి బెల్లం, ఆవు పేడ, ఆవు మూత్రం, ఆకుపచ్చ కసువు, కోడిగుడ్ల సొనలు కలిపి తయారు చేసిన 'హృదయామృతం' అనే ద్రావణాన్ని ఉపయోగించింది. చీడ పీడలకు వేప గింజల పొడిని ఉపయోగించింది. మిద్దె ఎక్కితే వంగిన వరి కంకులతో నిండిన పంట కనపడటం ఎంత ఆనందంగా ఉంటుంది. పైగా అది ఇంట్లో రోజూ తినే బియ్యంగా మారినప్పుడు.
బాటిళ్లలో వరి: ఇది ఇలా ఉంటే కొట్టాయంకు చెందిన సెలెని అనే గృహిణి తన భర్త శామ్ జోసఫ్ సహకారంతో ఇటీవలి కోవిడ్ కాలంలో తన టెర్రస్ మీద ఖాళీ వాటర్ బాటిల్స్‌లో (లీటర్‌వి) వరి పండించి ఆశ్చర్యపరిచింది. వాడి పడేసిన 175 ఖాళీ లీటర్ బాటిల్స్‌ను ఆమె తన వరి సేద్యానికి ఉపయోగించింది. వాటర్ బాటిల్స్‌ను సగానికి కోసి మట్టి, పేడలతో నింపి నీరు ఆరకుండా చూస్తూ వరి పండించింది.ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా చక్కగా ఈ బాటిల్స్‌లోనే ఆమె నాలుగు కేజీల వరిని పండించింది. కాలక్షేపానికి కాలక్షేపం... రెండు రోజులకు సరిపడా అయినవే కావచ్చు... కాని మన బియ్యం మనం తిన్నాం కదా అంటుంది.45 కేజీల పంట: కొల్లాంకు చెందిన సుగంధా దేవి మిద్దె మీద వరి పంట పండించడంలో మేటిగా మారింది. ఆమె ఏకంగా ప్రతి సంవత్సరం 40 కిలోల బియ్యం దిగుబడి వచ్చేలా టెర్రస్ మీద వరి పండిస్తోంది. పదేళ్ల క్రితం మొదలెట్టిన ఈ పనిలో ఇప్పుడు ఆమె నిష్ణాతురాలిగా మారింది. 56 ఏళ్ల సుగంధా దేవి తన ఇంటి మీదే కాక కూతురి ఇంటి మీద కూడా సేద్యం చేస్తోంది. 'నేను సంవత్సరానికి ఒకసారి, అదీ వర్షాకాలంలో మాత్రమే వరి పండిస్తాను. ఎందుకంటే వరికి తేమ జాస్తిగా కావాలని మనకు తెలుసు. అందుకే జూన్ నుంచి మొదలెట్టి సెప్టెంబర్ మధ్య కాలంలో వరి పండిస్తాను' అంటోంది సుగంధా దేవి. కేరళలో వ్యవసాయాన్ని, మిద్దె తోటల్ని ప్రోత్సహించేందుకు గ్రామ పంచాయతీల్లో ఎరువు, మట్టి సంచులు అమ్ముతారు సబ్సిడీకి. ప్రతి సంవత్సరం ఈ సంచులు కొని వాటిలోనే వరి పండిస్తుంది సుగంధా దేవి. మిద్దె మీద బల్లలాంటివి ఏర్పాటు చేసి ఆ బల్లల మీద ఈ సంచులను ఉంచి వాటిలోనే వరి నాటి పండిస్తుంది. మిద్దె మీదకు వెళితే దట్టంగా ఎదిగిన వరి కనిపిస్తుంది.'120 రోజుల్లో 45 కిలోల వరి పండిస్తాను' అంటుందామె. మిగిలిన కాలంలో ఆమె తన మిద్దె మీద, కూతురి మిద్దె మీద కూరగాయలు పండిస్తోంది. 'నేను నా చిన్నప్పటి నుంచి పంట చేలలో పని చేశాను. ఆ అనుభవం వృథా పోలేదు. ఇప్పుడు నేను, నా కూతురి కుటుంబం కల్తీ లేని భోజనం చేస్తున్నాం. ఈ కరోనా కాలంలో మేము ఆరోగ్యం గా ఉన్నామంటే మేము పండించుకునేది తినడం వల్లే' అంటోందామె.మట్టి, కలప రజను, పేడను సమ పాళ్లలో కలిపిన మిశ్రమాన్ని ఆమె వరి పండించడానికి వాడుతుంది. పంటకు తేమ పోకుండా ఉండటానికి రోజుకి రెండుసార్లు నీరు స్ప్రే చేస్తుంది. మూడు నాలుగు రోజులకు ఒకసారి వేప నూనెను క్రిమి సంహారకంగా ఉపయోగిస్తుంది. 'మా బియ్యం ఎవరికీ అమ్మం. కాని ఒక కేజీ రెండు కేజీలైనా ఇమ్మని వారూ వీరూ అడుగుతుంటారు. ఒక్కోసారి ఇస్తాం' అంటుందామె గర్వంగా.సుగంధాదేవికి ఇటీవలే ఆమె ఊరి పంచాయతీ 'ఉత్తమ రైతు' పురస్కారం ఇచ్చింది. ఒకప్పుడు వడియాలు, బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే టెర్రస్‌ను ఉపయోగించే మహిళలు ఇవాళ ఆ చోటును ఆకుపచ్చగా మారుస్తున్నారు. వరినే మిద్దెకు ఎక్కిస్తున్నారు. శభాష్.





# మొట్టమొదటి టూత్ బ్రష్ ఎలా తయారుచేశారో తెలిస్తే..

## యాక్!! పంది శరీరంపై...!

మొదట పెరుగు తయారు చేసినప్పుడు తోడు ఎలా వచ్చింది..? విత్తనం ముందా, చెట్టు ముందా..? లాంటి అనుమానాలు మీ కెప్పుడైనా వచ్చాయా! అలాగే మనం రోజూ ఉదయానే పళ్లు తోమే బ్రష్ ఎలావచ్చింది.. ఎప్పుడు వచ్చింది? మొదట ఎవరు తయారు చేశారు, అది ఎలా ఉండేది? ఆ విశేషాలు తెలుసుకుందామా..మన పూర్వులు వేపపుల్లలతో పళ్లు తోమేవారని అందరికీ తెలిసిందే. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పళ్లు తోముకోడానికి పుల్లలను వినియోగిస్తున్నారు కూడా! క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాలకు ముందే టూత్ బ్రష్ వినియోగం ఉందట! ప్రస్తుతం వినియోగంలో ఉ?న్న బ్రష్‌ను మొదట వినియోగించింది మాత్రం చైనా దేశం. 600 యేళ్లకు ముందే మన ప్రపంచానికి బ్రష్‌లను పరిచయం చేసింది ఈ దేశమే.జూన్ 26, 1498న మొదటిసారిగా ఒక చైనీస్ రాజు



టూత్ బ్రష్‌పై పేటెంట్ పొందాడు. ప్రపంచంలో మొట్టమొదటి టూత్ బ్రష్‌ను పంది వెంట్రుకలతో తయారు చేశారట. ఈ టూత్ బ్రష్‌పై ఉండే బ్రస్సెల్స్ చాలా గట్టిగా ఉండేవి. వీటిని పందుల మెడ వెనుక ఉండే మందపాటి జుట్టుతో తయారు చేయబడ్డాయి. ఈ వెంట్రుకలను వెదురు కర్రకు కట్టి టూత్ బ్రష్ లు తయారు చేశారు. 20వ శతాబ్ధం వరకు ఈ బ్రష్‌లను యూరప్, ఇంగ్లాండ్ దేశాలు చైనా నుంచి దిగుమతి చేసుకునేవి. 1780లో ఇంగ్లాండ్‌కు చెందిన విలియమ్ ఈడిస్ అనే ఖైదీ కనుగొనేంతవరకూ ఈ బ్రష్‌లనే వాడేవారు. ఆ కాలంలో విలియమ్ కూడా పంది వెంట్రుకలతోనే టూత్ బ్రష్‌ను తయారు చేసేవాడట. జైలు నుండి విడుదలయ్యాక 'విజ్‌డమ్ టూత్ బ్రష్' అనే కంపెనీని ప్రారంభించి, ఇంగ్లాండ్‌లో టూత్ బ్రష్‌ల ఉత్పత్తిని ప్రారంభించాడు. ప్రస్తుతం ఈ కంపెనీలో ఏటా 70 మిలియన్ టూత్ బ్రష్‌లు తయారు చేయబడుతున్నాయి.1950లో డుపాంట్ డె నెమోర్స్ అనే వ్యక్తి నైలన్ బ్రిస్టల్ టూత్ బ్రష్‌లను ప్రపంచానికి పరిచయం చేశాడు. నవంబర్ 7, 1857లో హెచ్‌ఎన్ వడ్స్‌వర్త్ అనే వ్యక్తి టూత్ బ్రష్‌లపై పేటెంట్ పొందిన మొదటి అమెరికన్‌గా పేరుగాంచాడు. ఆ తర్వాత 1885లో అమెరికా దేశంలో పెద్ద ఎత్తున టూత్ బ్రష్‌ల ఉత్పత్తి ప్రారంభమైంది. ఇలా వచ్చిందన్నమాట!! ప్రస్తుతం మనందరం వాడుతున్న టుత్ బ్రష్..!

# హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు..

## ఇవీ డిటైల్స్..!



**న్యూఢిల్లీ :** దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్స్ ఇండియా తన ఎస్‌యూవీ క్రెటా ఎన్ లైన్ కారును ఈ నెల 11న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ నేపథ్యంలో హ్యుండాయ్ డీలర్ల వద్దకు క్రెటా ఎన్ లైన్ కార్లు వచ్చి చేరుతున్నాయి. ఆసక్తి గల కస్టమర్లు రూ.25 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి 2024 క్రెటా ఎన్ లైన్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్లు ఆన్‌లైన్‌లోగానీ, హ్యుండాయ్ సిగ్నేచర్ డీలర్‌షిప్‌ల వద్ద గానీ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 2024 హ్యుండాయ్ క్రెటా కారు ధరలు రూ.11 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.20.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ధర పలుకు తాయి. అయితే, క్రెటా ఎన్ లైన్ కార్ల ధరలు సుమారు రూ.19-20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయని భావిస్తున్నారు.డబ్ల్యూఆర్‌సీ కార్ల స్ఫూర్తితో క్రెటా ఎన్ లైన్ డిజైన్ చేసినట్లు హ్యుండాయ్ తెలిపింది. ఎన్ లైన్ ఎంబ్లమ్‌తోపాటు న్యూ స్పోర్టీ ఫ్రంట్ గ్రిల్లె, రెడ్ అసెం ట్స్‌తోపాటు అగ్రెస్సివ్ ఫ్రంట్ బంపర్, న్యూ సైడ్ స్కర్ట్స్, ఎన్ లైన్ బ్యాడ్జింగ్‌తోపాటు 18-అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, రెడ్ ఫ్రంట్ బ్రేక్ కాలిపర్స్ జత చేశారు.


స్పోర్టీ డిజైన్‌తో రేర్‌లో ట్విన్ టిప్ ఎగ్జాస్ట్, స్టాండర్డ్ క్రెటా కంటే స్పోర్టియర్‌గా, రాస్పియర్‌గా ఉంటుంది. హ్యాండిల్ బెటర్ కోసం సస్పెన్షన్ సెటప్ ఉంటుంది.42 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు, 70కి పైగా అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లతో హ్యుం డాయ్ క్రెటా ఎన్ లైన్ వస్తున్నది. హిల్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హెూల్డ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 6-ఎయిర్ బ్యాగ్స్, 360-డిగ్రీ పార్కింగ్ కెమెరా తదితర ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ కారు 1.5 లీటర్ల టర్బో చార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ 5500 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 158 బీహెచ్‌పీ విద్యుత్, 1500-3500 ఆర్పీఎం వద్ద 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఇంజిన్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ యూనిట్ లేదా 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ యూనిట్ ఉంటుంది. ఇప్పటికైతే క్రెటా ఎన్ లైన్ ఇంజిన్ 7-స్పీడ్ డీసీటీతో వస్తున్నది.హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఇంటీరియర్ డిజైన్ మరింత స్పోర్టీ టచెస్ కలిగి ఉంటుంది. త్రీ-స్పోక్ స్టీరింగ్ వీల్ అండ్ గేర్ లివర్ విత్ లెదర్ రాప్డ్ రెడ్ స్టిచింగ్ ఉంటుంది. ఎంపిక చేసిన ఎన్-లైన్ వర్షన్లలో మాత్రమే న్యూ గేర్ లివర్ అమరుస్తారు. ఇంటీరియర్ సెటప్ బ్లాక్ అండ్ రెడ్ థీమ్‌తో ఫినిష్ చేశారు. డాష్ బోర్డు సైతం రెడ్ బెజెల్‌తోపాటు ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉంటుందని భావిస్తున్నారు.

# ఎక్స్ టీవీ యాప్‌ను తీసుకురాబోతున్న ఎలాన్ మస్క్..!

## యూట్యూబ్‌కి పోటీగా..!

**న్యూఢిల్లీ :** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం కీలక ప్రకటన చేశారు. త్వరలో ఎక్స్ టీవీ యాప్‌ను లాంచ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గతంలో ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చిన విషయం తెలిసిందే. అమెజాన్, శాంసంగ్ యూజర్లు ఎక్కువ నిడివి ఉన్న వీడియోలు చూసేందుకు వీలుగా ఈ యాప్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా మస్క్ వెల్లడించారు. ఓ సోషల్‌మీడియా యూజర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.ఎలాన్ మస్క్ టీవీ యాప్ రెండు కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నది. ఎలాన్ మస్క్ తీసుకురాబోయే ఎక్స్ టీవీ యాప్ య్యూటూబ్‌తో పోటీ పడనుందని భావిస్తున్నారు. ఎక్స్ టీవీ యాప్ వచ్చేవారం విడుదలవనున్నది. ఈ యాప్ యూట్యూబ్‌ను పోలి ఉండనున్నది. ఎలోన్ మస్క్ ఎక్స్ యాప్‌కు చెందిన వీడియోలను టీవీ యాప్ ద్వారా టీవీకి పంపాలని యోచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి సమూలంగా మార్పులను చేస్తూ వస్తున్నారు. ట్విట్టర్‌ను ఎక్స్‌గా మార్చారు.

అలాగే, ఎక్స్‌ను ప్రస్తుతం ఎవ్రీథింగ్ యాప్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఫోన్ నంబర్‌తో సంబంధం లేకుండా ఎక్స్ నుంచి నేరుగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే ఫీచర్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.కొద్దిరోజుల కింద న్యూస్ ఛానెల్‌కు చెందిన ప్రముఖ యాంకర్‌తో ఒప్పందం చేసుకున్నారు. యూట్యూబ్‌కి పోటీగా ఎలాన్ మస్క్ ఎక్స్ టీవీ యాప్‌ను విడుదల చేయనుండగా.. అయితే, తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి రానున్నది.



ప్రపంచవ్యాప్తంగా అన్ని స్మార్ట్ డివైజెస్‌లో యూట్యూబ్ డిఫాల్ట్‌గా వస్తున్నది.

# భారీగా పెరగనున్న బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు..

## ఎంతంటే?

**న్యూఢిల్లీ :** బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు భారీగా పెరగనున్నాయి. వార్షిక జీతాన్ని 17 శాతం పెంచే ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు శు క్రవారం ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని 8 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం కల్పించే ఈ పెంపుతో బ్యాంక్‌లపై ఏడాదికి రూ. 8,284 కోట్ల భారం పడుతుంది. 2022 నవంబర్ నుంచి అమలయ్యేలా ఈ పెంపుదల ఉంటుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ వెల్లడించింది. వివరాలు:కొత్త వేతన ఒప్పందం ప్రకారం 8088 పాయింట్ల డీఏను, ఆపై వచ్చినదానిని విలీనపర్చిన తర్వాత కొత్త పే స్కేల్స్‌ను నిర్ణయించారు. -మహిళా ఉద్యో గులందరూ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేకుండానే నెలకు ఒక రోజు సిక్ లీవ్ తీసుకోవచ్చు.రిటైర్‌మెంట్ లేదా సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ సమయానికి 255 రోజుల వరకూ ప్రివిలేజ్ లీవ్‌లను నగదుగా తీసుకోవచ్చు.రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్‌కు అదనంగా మంత్లీ ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని చెల్లిస్తారు.ఐదు రోజులే పనిఅలాగే శనివారాలన్నింటికీ సెలవులుగా గుర్తించేందుకు అంగీకరించినట్టు తెలిపింది. అయితే 5 రోజుల పనిదినాలపై ప్రభుత్వ అంగీకారం కోసం చూస్తున్నట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పనిగంటల సవరణ ఉంటుందని కాన్ఫడరేషన్ వివరించింది. వేతన ఒప్పందంపై పీఎస్‌యూ బ్యాంక్ యాజమాన్యాల అసోసియేషన్ ఐబీఏ, ఉద్యోగుల యూనియన్లు యూఎఫ్‌బీయూ, ఏఐబీవోఏ, ఏఐబీఏఎస్ఎం, బీకేఎస్‌ఎంలు సంతకాలు చేసినట్టు ఐబీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ మెహతా ట్వీట్ చేశారు.



# క్రైం బ్రాంచ్‌లో వైద్యురాలి మృతదేహం..

## సూసైడ్ నోట్‌లో పోలీస్ అధికారి పేరు

**అహ్మదాబాద్ :** పోలీస్ క్రైం బ్రాంచ్ కార్యాలయంలో ఒక వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించారు. ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకున్నారు. లేడీ డాక్టర్ సూసైడ్ నోట్‌లో ఒక పోలీస్ అధికారి పేరు ఉందని పోలీసులు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలోని బెంచ్‌పై ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సమీపంలో సిరంజ్‌లు ఉండటంతో విష ఇంజక్షన్ ద్వారా ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించారు. మృతురాలిని డాక్టర్ వైశాలి జోషిగా గుర్తించారు. పీజీ రెసిడెంట్ డాక్టర్ అయిన ఆమె అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలుసుకున్నారు. కాగా, డాక్టర్ వైశాలి బ్యాగ్‌లో 15 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు కనుగొన్నారు. క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీకే ఖచర్ పేరు అందులో ఉందని తెలిపారు. ఐదేళ్లుగా సంబంధం ఉన్న ఆ పోలీస్ అధికారి తీరుతో విసుగు చెంది జీవితాన్ని ముగించుకుంటున్నట్లు ఆ లేఖలో రాసి ఉందన్నారు. ఆర్థిక నేరాల నిరోధక విభాగంలో ఆ అధికారి విధులు నిర్వహిస్తున్నాడని, ఈ నేపథ్యంలో అక్కడి బెంచ్‌పై డాక్టర్ వైశాలి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.



# చిన్నమొత్తాలపై వడ్డీ యథాతథం..

## లఎలాంటి మార్పులు లేవన్న కేంద్రం



**న్యూఢిల్లీ :** చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం యథా తథంగానే ఉంచాలని నిర్ణయించింది. ఏప్రిల్ 1తో మొదలయ్యే త్రైమాసికానికిగాను ఆయా స్కీములపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీంతో జూన్ 30 వరకు వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండనున్నాయి. కాగా, ప్రస్తుతం సుకన్య సమృద్ధి స్కీం వడ్డీరేటు 8.2 శాతంగా ఉన్నది. అలాగే మూడేండ్ల టర్మ్ డిపాజిట్‌పై వడ్డీరేటు 7.1 శాతం.ఇక ఎంతో ప్రజాదరణ కలిగిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై 7.1 శాతం, సేవింగ్స్ డిపాజిట్లకు 4 శాతం చొప్పున వడ్డీరేట్లు చెల్లిస్తున్నారు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)కు 7.5 శాతంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతంగా వడ్డీరేట్లున్నాయి. మంత్లీ ఇన్‌కమ్ స్కీం వడ్డీరేటు 7.4 శాతం. ఎక్కువగా పోస్టాఫీసుల ద్వారా నడుస్తున్న ఈ చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి సమీక్షిస్తుందన్న విషయం తెలిసిందే.

# ఇన్ఫోసిస్‌లో సుధా మూర్తి వాటా 5,600 కోట్లు



**న్యూఢిల్లీ :** తాజాగా రాజ్యసభకు నామి నేట్ అయిన సుధా మూర్తికి ఐటీ దిగ్గ జం ఇన్ఫోసిస్‌లో రూ.5,600 కోట్ల విలు వైన 0.83 శాతం వాటా ఉన్నది. ఇన్ఫీ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి సతీమణి సుధా మూర్తి దాతృత్వ కార్యక్ర మాలు నిర్వహిస్తూ, వివిధ అం శాలపై పలు పుస్తకాలు సైతం రాశారు. మూర్తి ట్రస్ట్‌కు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బీఎస్ఈకి ఇన్ఫోసిస్ సమర్పించిన షేర్‌హోల్డింగ్ వివరాల ప్రకారం సుధా మూర్తికి కంపెనీలో 3.45 కోట్ల షేర్లు ఉన్నాయి.గురువారంనాటి ఇన్ఫోసిస్ షేరు ముగింపు ధర రూ.1,695 మేరకు వాటి విలువ రూ.5,586.66 కోట్లు. నారాయణ మూర్తికి రూ.2,691 కోట్ల విలువైన 1.66 కోట్ల ఈక్విటీ షేర్లు ఉన్నాయి. మూర్తి దంపతుల కుమార్తె, బ్రిటన్ ప్రధాని రిషిసునక్ సతీమణి అక్షతా మూర్తికి ఇన్ఫోసిస్‌లో 1.07 శాతం వాటా (3.9 కోట్ల షేర్లు), కుమారుడు రోహన్ మూర్తికి 1.67 శాతం వాటా (6.08 కోట్ల షేర్లు) ఉన్నది.

# కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌కు జెడ్ కేటగిరి భద్రత..!



**న్యూఢిల్లీ :** వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందు హెూం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసు కుంది. అప్నాదళ్ (ఎస్) నేత, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించినట్లు తెలుస్తున్నది. అంతకుముందు ఆమెకు వై కేటగిరీ భద్రత ఉండేది. ప్రస్తుతం హెూం మంత్రిత్వ శాఖ ఆమె భద్రతను జెడ్ కేటగిరీకి పెంచింది.

జెడ్ కేటగిరీలో 22 మంది సిబ్బంది ఉంటారు. ఇందులో నలుగురు నుంచి ఆరుగురు ఎన్ఎస్‌జీ కమాండోలు, పోలీసులు ఉంటారు. ఈ భద్రతను ఢిల్లీ పోలీసులు, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కేటాయిస్తారు. భద్రతను పెంచుతూ హెూం మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, అనుప్రియ పటేల్ భద్రత పెంపుపై ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

# అరుణాచల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా..




**అరుణాచల్ ప్రదేశ్ :** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీ నామా చేసి బీజేపీలో చేరడంతో.. అం దుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు.ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పంపించారు. బీజేపీలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు.ఈ నెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బీజేపీలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లొవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు.

# పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ




**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ దేశానికి 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సహ వ్యవస్థాపకుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. జర్దారీ పాకిస్థాన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఇది రెండోసారి. పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ సంయుక్తంగా పాకి స్థాన్‌లో ప్ర భుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అధికార కూటమి తరఫున 68 ఏళ్ల ఆసిఫ్ అలీ జర్దారీ అధ్యక్ష పదవికి బరిలో నిలిచారు.జర్దారీ ప్రత్యర్థిగా సున్నీ ఇత్తేహాద్ కౌన్సిల్ పార్టీకి చెందిన 75 ఏళ్ల మహ్మద్ ఖాన్ అచక్‌జాయ్ అధ్యక్ష పద వికి పోటీపడ్డారు. ఈ సంద ర్భంగా జరిగిన ఓటింగ్‌లో ఆసిఫ్ అలీ జర్దారీకి 255 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి మహ్మద్ ఖాన్‌కు 119 ఓట్లు పడ్డాయి. వ్యాపారం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన జర్దారీ పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో భర్త. పాకిస్థాన్ 13వ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ పదవీకాలం గత ఏడాదితో ముగియడంతో నూతన అధ్య క్షుడిని ఎన్నుకున్నారు.జర్దారీ గతంలో 2008 నుంచి 2013 వరకు పాకిస్థాన్ అధ్యక్షుడిగా పనిచేశారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యం ఆలస్యమయ్యాయి.

# వెబ్ సిరీస్ చూసి ఎమోషనల్ అయిన మహేష్ బాబు..

# ఇంతకీ ఏ సిరీస్ అంటే.?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్' ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు.ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వెబ్ సిరీస్ చూసి ఎమోషనల్ అయిన మహేష్ బాబు.. ఇంతకీ ఏ సిరీస్ అంటే.? బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్' ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు.






# 'పుష్ప ది రూల్'..

# ఆ ఒక్క ఎపిసోడ్ కోసం రూ. 50 కోట్లు!

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.



# సెన్సార్ కంప్లీట్ చేసుకున్న వెన్నెల కిషోర్ 'చారి 111'




టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111' తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్ ) ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 01న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ వేగం పెంచారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చి ంది.ఇది లావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. మరోవైపు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైనట్లు చిత్రబృందం ప్రకటించింది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. టెర్రరిజంకు చెందిన ఒక సీక్రెట్ గ్రూప్ ఇండియాలో కోవర్ట్ ఏజెన్సీని స్టార్ట్ చేయాలనీ చూస్తుంది. ఒకవేళ అది స్టార్ట్ అయితే దేశానికి ప్రమాదం. ఇక ఇది కనిపెట్టే సీక్రెట్ స్పైగా ఏజెంట్‌గా వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు.

# వార్తలు నిజమేనా? నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవడంలో మాస్టర్

## నందమూరి బాలకృష్ణ

నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవడంలో మాస్టర్ నందమూరి బాలకృష్ణ. కథ నచ్చితే దర్శకుడికి అనుభవం లేకపోయినా అవకాశాలిచ్చేస్తారాయన. దానికి చాలా ఉదాహరణలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాలయ్య వార్తలకున్నంత డిమాండ్ ఎవరికీ లేదు. ఆయన విజయాలే దానికి కారణం కావొచ్చు. రేటింగులకోసం ఏదో ఒక బాలయ్య వార్తని వండి వార్చేయడం నెటిజన్స్‌కి పరిపాటైపోయింది. రీసెంట్‌గా బాలయ్యకు సంబంధించిన రెండు వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్



చేస్తున్నాయి. 'శ్యామ్‌సింగరాయ్' దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కథను బాలయ్య ఓకే చేశారనేది అందులో తొలి వార్త.బాలయ్యకోసం 'శ్యామ్ సింగరాయ్' తరహాలో పీరియాడిక్ నేపథ్యంతో రాహుల్ కథను తయారు చేశాడని, ఆ కథ బాలయ్యకు కూడా బాగా నచ్చడంతో ఆయన ప్రొసీడ్ అన్నారని, ప్రస్తుతం చేస్తున్న బాబీ సినిమా పూర్తవ్వగానే బాలయ్య ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారనేది

ఆ వార్త సారాంశం. ఇక రెండో వార్త విషయానికొస్తే.. మోహన్‌బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'లో బాలయ్య కూడా భాగం కానున్నారట. ఇందులో ఇప్పటికే మోహన్‌లాల్, ప్రభాస్, శివరాజ్‌కుమార్ నటిస్తున్నారని చిత్రబృందం ప్రకటించింది.

# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' ఓటీటీ డేట్ వచ్చేసింది..




## స్ట్రీమింగ్ ఎప్పుడంటే

టాలీవుడ్ నటుడు, కలర్‌ఫొటో ఫేమ్ సుహాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' . దుశ్యంత్ కటికినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా. శివాని నగరం హీరోయిన్‌గా నటిచింది. రూరల్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 02న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.15 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక బాక్సాఫీస్ వద్ద అలరించిన

ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమయ్యింది.ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా మార్చి 01 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమాలో సుహాస్ హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా కనిపించాడు. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కించాయి.

# మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లతో వస్తున్న 'జై భోలో తెలంగాణ' దర్శకుడు

టాలీవుడ్ దర్శకుడు ఎన్. శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'ఎన్‌కౌంటర్, 'శ్రీరాములయ్య', 'జయం మనదేరా', 'ఆయుధం', 'భద్రాచలం', జై భోలో తెలంగాణ' వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించి మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే చాలా రోజుల తర్వాత ఎన్.శంకర్ వెబ్ సిరీస్‌లతో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో' బ్యానర్‌లో ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్‌సిరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు, ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో కలంబడటం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు.. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరఫున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలంతో పాటు, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన పోరాటాల కొనసాగింపుగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యంలో జరిగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో జరిగిన ఆటుపోట్లు గురించి.. ప్రజల కోణంలో అర్థవంతంగా, చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. దీనికి సంబంధించిన షూటింగ్ పనులు అక్టోబర్ నుంచి మొదలవుతుంది.మహాత్మ జ్యోతీరావు పూలే స్ఫూర్తితో.. రెండవ వెబ్‌సిరీస్‌మహాత్మ జ్యోతీరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణలు (ఆయన బయోగ్రఫీ కాదు) పేదలకు, మహిళలకు విద్యను భోదించటం కోసం, తన



సతీమణి సావిత్రిబాయి గారి ద్వారా తన సంకల్పానికి శ్రీకారం చుట్టి, ఆనాటి దురాచారాల పట్ల తిరుగుబాటు చేసిన క్రమంలో, ఆయన ఎదుర్కొన సమస్యలు, అవమానాలు, త్యాగాలు, ఆయన చేసిన భోదన కథాంశంగా రెండవ వెబ్ సిరీస్ తెరకెక్కనుంది.బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మూడో వెబ్ సిరీస్ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ బయోగ్రఫీ కాదు. ఆయన ఈ దేశానికి , అట్టడుగు ప్రజలకు, అణగారిన వర్గాలకు ఇచ్చిన గొప్ప రాజ్యాంగ స్ఫూర్తిని, ఆయన వ్యక్తిగత జీవితంలో అనుభవించిన బాధలను, తన ధృడ సంకల్పం, వ్యక్తి నుండి వ్యవస్థగా తను మారడానికి మద్య జరిగిని సంఘర్షణలు ఇతి వృత్తంగా మూడో వెబ్ సిరీస్ వర్క్ జరుగుతుంది.అవి బయోగ్రఫీలు కావు: శంకర్మహాత్మ జ్యోతిరావు పూలేతో పాటు డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ల వెబ్ సిరీస్‌లు వారి బయోగ్రఫీలు కాదు. వారి జీవితాల్లో జరిగిన సంఘటనలు, ప్రజల పట్ల వాళ్లకున్న కమిట్‌మెంట్, సమాజంలో సమానతల కోసం వారు చేసిన నిజాయితీ పోరాటం, వారి నిజ జీవితంలో జరిగిన సంఘర్షణలు, గౌరవాలు , బ్‌సిరీస్‌లు చేస్తున్నాం.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com